# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం | 30 | జూన్ | 2025 | పేజీలు: 6


## డిగ్రీ సీటు జూలై 1 లోపు కన్ఫామ్ చేసుకోవాలి




**బెల్లంపల్లి, జూన్ 29(ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లలో భాగంగా మూడవ విడతలో సీట్లు పొందిన విద్యార్థులు జూలై 1వ తేదీలోగా కళాశాలలో ఒరిజినల్ టిసి సమర్పించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకొని సీటు కన్ఫామ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి కోరారు. కళాశాలలో బిఏ, బీకాం టాక్సేషన్, బీకాం బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్, బీఎస్సీ లైఫ్ సైన్సెస్ తదితర కోర్సులలో విద్యార్థులకు జూన్ 28న సీట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. 1వ తేదీ దాటితే డిగ్రీ సీటును కోల్పోవాల్సి వస్తుందని చెప్పారు. కావున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నంబర్ 9959269975లో సంప్రదించగలరని సూచించారు.



- చదువుతోనే మంచి భవిష్యత్తు
- ఉన్నత లక్ష్యాలతో ఉజ్వల భవిష్యత్తు
- అగ్ని వీరులై దేశ సేవలో సాగండి
- విద్యతోనే విలువ
- శ్రమ సాధనతో సాధించలేనిది ఏదీ లేదు
- చదువే నన్ను ఎస్ఐని చేసింది
- సమాజంలో ఒక గుర్తింపును తెచ్చింది
- మీ ముందు మాట్లాడేలా చేసింది
- సామాజిక స్పృహ సేవలు సమాజానికి మంచివి
- కన్నవారి కలలను తీర్చేలా ప్రయత్నం చేయండి
- యువత మీరే దేశ భవిత
- బోథ్, సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్

3




# ఇదే పట్టుదల అప్పట్లో ఉంటే

2


- సదర్ మాట్ బ్యారేజ్ నిర్మాణం
- నిర్మల్ తరలేది కాదేమో?
- నిజాం కాలం నాటి
- సదర్ మాట్ కెనాల్‌ను విస్మరించిన స్థానిక పాలకుల ప్రతిపక్షాలపాపం
- నేడు ఖానాపూర్ కడం
- రైతాంగానికి శాపం

## ఘనంగా రాథోడ్ రమేష్ వర్ధంతి

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రాథోడ్ రమేష్, ఉట్నూర్‌లో స్మృతి వనం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో విగ్రహం, పలువురు నేతల నివాళులు



5




## కలెక్టరేట్‌లో జాతీయ గణాంక దినోత్సవ వేడుకలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 29 ( ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం జాతీయ గణాంక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో గణాంక శాస్త్ర ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ పి.సి. మహాలనోబీస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి జీవరత్నం మాట్లాడుతూ, దేశానికి బలమైన గణాంక మౌలిక వ్యవస్థను రూపొందించడంలో ప్రొఫెసర్ మహాల నోబీస్ చేసిన సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం ఆయన జయంతి జూన్ 29న జాతీయ గణాంక దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఆయన చేసిన సేవల్ని స్మరించుకుంటూ 2023-24 సంవత్సరానికి సంబంధించిన జిల్లా గణాంక హ్యాండ్‌బుక్ను ఈ సందర్భంగా విడుదల చేశారు. వేడుకల్లో రిటైర్డ్ గణాంక శాఖ అధికారులు మోహన్ దాస్, హన్మండ్లు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు రమేష్ రెడ్డి, గణాంక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం
## అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది



**బెల్లంపల్లి, జూన్ 29 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 333వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈరోజు కీ శే షేక్ గౌస్ పుట్టినరోజు సందర్బంగా జ్ఞాపకార్థంగా బాబా ఫ్రూట్స్ మరియు ఫ్రెండ్స్ సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 333వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో దాతల కుటుంబ సభ్యులు బాబా స్నేహితులు దేవసాని సత్యనారాయణ, గుజ్జుల శివఅమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,మల్లక్క, మాటూరి వర ప్రసాద్,కమల్ బజాజ్,ఎండీ యుసుఫ్,చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెట్ కంపెనీ

- కాంగ్రెస్ నాయకులు అడ్డి భోజారెడ్డి
- మంత్రి జూపల్లి పై మాజీ మంత్రి జోగు వ్యాఖ్య లకు కౌంటర్
- బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని తమ ప్రభుత్వం పదిహేను నెలల్లో చేసి చూపింది
- ప్రజాప్రభుత్వంపై విమర్శలు సరి కాదని స్పష్టం



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 29, (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ అనేది ఒక ప్రై వేట్ లిమిటెడ్ కంపెనీ అని, కాంగ్రెస్ పార్టీ నాయ కులు డీసీ సీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ఘా టైన విమర్శలు చేశారు. కంపె నీ ఓనర్ దొర చెప్పి నట్టు నడు చుకోవడమే మీ పని తప్ప మీ రం టూ చేసిందేమీ లేదని విమ ర్శించారు. ప్రజాపా లనలో ఒక జిల్లా ఇంచార్జి మంత్రిగా ప్రజల సమస్యలను అధికార యం త్రాంగం పనితీరును సమీక్షిం చేందుకు వచ్చిన మంత్రి పర్య టన తీవ్ర నిరాశను మిగిల్చిం దని విమర్శించిన మాజీ మం త్రి జోగు రామన్న గతంలో జి ల్లాకు ఏం ఒరగబెట్టారో చెప్పా లని ఆయన ప్రశ్నించారు. ఆదివారం క మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి జోగురామన్నవ్యాఖ్యలకు కౌంటర్ గా బీఆర్ఎస్ పార్టీ ను ద్దేశంచి ఘాటు విమర్శలు చేశా రు. పదేళ్లు మీకు అధికారమిస్తే రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మీ అభి వృద్ధి గురించి మాత్రమే ఆలో చించారు కాని ప్రజల గురించి ఏమాత్రం పట్టించుకోలేదని దు య్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో లక్షకోట్లు, మిషన్ భగీరథ ప్రాజెక్ట్ కి యాభైవేల కోట్లు ఖ ర్చు చేసినా ఏమాత్రం ప్రయోజ నం లేదన్నారు. ఒక్క ఉద్యోగం లేదు ఒక్కరికి కూడా ఇల్లు ఇ వ్వలేదన్నారు. డబుల్ బెడ్ రూం పథకం పూర్తిగా నిరుప యోగమన్నారు. ప్రజలకిచ్చిన ఒక్క హామీ కుడా నెరవేర్చలేద న్నారు. కాని తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభు త్వం అతి కొద్దిరోజుల్లోనే ప్రజాప్రభు త్వంగా ప్రజల మన్ననలు పొందిందన్నారు. ఆరు గ్యారెం టీల అమలుతో పాటు 60వేల ఉ ద్యోగా లిచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వాని దన్నారు. 21వేల కోట్లు రుణమాఫీ చేసిన చరి త్ర కాంగ్రెస్ ప్రభుత్వాని దన్నారు. సన్నబియ్యం పంపిణీ, 9వేల కోట్ల రైతు భరోసా అం దించిన ఘనత తమ ప్రభుత్వా ని దన్నారు. పదేళ్లలో మీరు చే యలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్ర భుత్వం పదిహేను నెలల్లో చేసి చూపిందని వెల్లడించారు. ప్ర జా సంక్షేమం కోసం పాటుపడు తున్న ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. అలాగే హైదరాబాద్‌లో మహాన్యూస్ కార్యాల యంపై బీఆర్ఎస్ నాయకుల దాడిని ఖండిం చారు. చట్టాలపై గౌరవమున్నవారు చేయాల్సిన పని కాదన్నారు. ఏదున్నా న్యాయ స్థానాలలో తేల్చుకోవాలి కాని ప్రత్యక్ష దాడులకు పాల్పడటం సమంజసం కాదన్నారు. ఈ సమా వేశంలో నాయకులు గి మ్మ సంతోష్ ,ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు మునిగెల న ర్సింగ్, మాజీ కౌన్సిలర్ సందా నర్సింగ్ ,రఫీక్,బూర్ల శంకర య్య, రాజేశ్వర్ , ఖయ్యూం, తోఫిక్, సాహెబ్ రావు, సిరాజ్, మోహిన్ తదితరులు పాల్గొ న్నారు.

# ఇదే పట్టుదల అప్పట్లో ఉంటే



వెలవెల బోతున్న ఖానాపూర్ కడెం రైతాంగ జీవనాధారం సదర్మార్ట్ కెనాల్

- సదర్ మాట్ బ్యారేజ్ నిర్మాణం
- నిర్మల్ తరలేది కాదేమే?
- నిజాం కాలం నాటి
- సదర్ మాట్ కెనాల్ ను విస్మరించిన స్థానిక పాలకుల ప్రతిపక్షాలపాపం
- నేడు ఖానాపూర్ కడం
- రైతాంగానికి శాపం

**ఖానాపూర్ జూన్ 29 (ప్రజాజ్యోతి):** శతాబ్దాల చరిత గల నిర్మల్ జిల్లా ఖానాపూర్ పాత తాలూకా రైతాంగాన్ని పాడిపంటలతో షష్యశ్యామలంగా ఉంచి అన్నపూర్ణగా పేరుగాంచిన మండలంలోని మేడం పెల్లి గ్రామ శివారులో గల సదర్ మాట్ కెనాల్ కు గత ప్రభుత్వ పాలకుల ప్రతిపక్షాల పాపం నేడు ఖానాపూర్ కడం రైతాంగానికి శాపంలా మారింది నైజాం నాయకులు గోదావరికి అడ్డుకట్ట వేసి ఏ సదరక మాట హై అంటే ఇది అందర్నీ కలిపిన కాలువగా నామకరణం చేశారు అది సదరక సదర్ కా పోయి సదర్ మాట్ గా మారిందని పూర్వీకులు చెప్పారు అలాంటి చరిత్రను తలకిందులు చేసి పక్క నియోజకవర్గంలోని పొన్కల్ గ్రామంలో నిర్మించడం సిగ్గుచేటు ఈ తరలింపులో నాయకులకు కోట్లాది రూపాయల చేతివాటంతో పాటు ఖానాపూర్ కడం రైతాంగానికి మొండిచెయ్యి మామడ మండల రైతులకు లక్షలాది రూపాయల్లో నష్టపరిహారం చెల్లింపులు జరిగాయని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం యంగ్ ఇండియా ఇంటిగ్రేటర్ రెసిడెన్షియల్ స్కూల్ ఖానాపూర్ నియోజకవర్గ పేరా 200 కోట్లతో మంజూరి కాగా స్థల వివాద పరిష్కారంలో ఉట్నూరు ప్రాంతంలో నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తలపెట్టడం సమిష్టి సమన్వయ లోపంతో వివాదాస్పదంగా మారి నేడు ప్రతిపక్ష వామపక్షాల పార్టీలన్నీ కలిసి అఖిలపక్షం జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యారు ఇదే ఆరాటం అప్పట్లో ఖానాపూర్ ప్రాంతంలో గల సదర్ మాట్ బ్యారేజ్ నిర్మానం ఇక్కడే జరగాలని పట్టుబడితే జరిగి ఉండేదని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు సుమారు 1600 కోట్ల తో నిర్మించే దాన్ని ఏకంగా పక్క నియోజకవర్గమైన నిర్మల్ లోని మామడ మండలం పోన్కల్లో నిర్మించడం జరిగిపోయింది దీనికి పోరాట

### స్థానిక నాయకులే పొనకల్లో

ఒక అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి తో కలిసి బ్యారేజీ ప్రాంతంలోని విందులు వినోదాల్లో పాల్గొని శంకుస్థాపనకు పోయినట్లు స్థానికులు విమర్శిస్తున్నారు

వ్యవసాయానికి పనికిరాని పొనకాల్ ప్రాంత భూములను ఎకరా 50,వెలు కూడా పలకని భూములకు ఎకరాకు లక్షలాది చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం చే ఇప్పించడం కోసమెరుపు కోట్లాది రూపాయలు నాయకుల కాంట్రాక్టర్ల చేతులు మారాయని ఆరోపిస్తున్నారు ఇక్కడి ఖానాపూర్ కడెం ప్రాంత రైతులకు కనీసం 7 కిలోమీటర్ల ప్రత్యేక కాలువ నిర్మించలెని దుస్థితి ఏర్పడిం దని ఆవేదన చెందుతున్నారు ఇప్పుడు జేఏసీలో పోరాడుతున్న వాళ్ల సైతం అప్పట్లో ఉన్నారని ప్రజలు గుసగుసలు పెడుతున్నారు ఇప్పుడున్న

### ఇంటి గ్రేటర్ స్కూల్

పోరాట స్ఫూర్తి అప్పుడే చేసుంటే ఈ రైతాంగానికి అన్యాయం జరిగేది కాదేమోనని? స్థానికులు వ్యాఖ్యాని స్తున్నారు ఖానాపూర్ నియోజకవర్గం ప్రత్యేకంగా ఏర్పడిన నుంచి ఈ పాత తాలూకాలో ప్రత్యేకంగా ఇది చేశాం అన్నది చెప్పుకోలేని పరిస్థితిలో స్థానిక నాయకులు పాలకులకు వత్తాసు పలికి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనిపించారు నిస్వార్థంతో అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన స్థానికులు కల్వకుంట్ల కమలాకర్ రావు అప్పటి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కల్వకుంట్ల జగన్నాథరావు సదర్ మాట్ కెనాల్కు 34గండ్లుపడితే అహర్నిశలు కష్టపడి నిర్మించి సదర్ మాట్ పునర్నిర్మాత గా ఇప్పటికీ పేరు తెచ్చుకున్నారు అప్పటి సర్పంచ్లు బక్క శెట్టి రాములు విలాస్ రావు దేశ్పాండే అప్పటి ఎంపిటిసి పిస్పాటి నాగరాజు లాంటి వాళ్లు స్వర్గస్తులు కాగా ఇప్పుడున్న కొందరు నాయకులు స్థానికత్వంపై ఆరాటం ఉన్నదాంట్లో ఒకరు వందల కోట్లాది రూపాయల విలువగల భూమిని రైతుకు సంబంధించిన ఒక కార్యాలయానికి సాధించిన స్వార్థ రాజకీయాలు పెత్తందారితనం అహం సామాజిక వర్గాల పేరా వాళ్లను ప్రజాభివృద్ధి కార్యక్రమాల్లోకి రాకుండా తొక్కి పెడుతున్నారని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు ఒకనాటి సదర్ మాట్ పట్టే అన్నం పెట్టే అన్న నినాదాన్ని నేడు అన్నమో రామచంద్రగా స్థానిక నాయకత్వం మిగిల్చిందని ప్రజలు విమర్శిస్తున్నారు.



# చదువుతోనే మంచి భవిష్యత్తు

- ఉన్నత లక్ష్యాలతో ఉజ్వల భవిష్యత్తు
- అగ్ని వీరులు కండి దేశ సేవలో సాగండి
- విద్యతోనే విలువ
- శ్రమ సాధన తో సాధించలేనిది ఏదీ లేదు
- కన్నవారి కలలను తీర్చేలా ప్రయత్నం చేయండి
- బోథ్, సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్



**బోథ్, జూన్ 29 (ప్రజాజ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం మాసం వెల్ఫేర్ సొసైటీ సోల్జర్ గ్రూపుల ఆధ్వర్యంలో అగ్ని వీర్ మాక్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై ప్రవీణ్ హాజరయ్యారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ వందల సంఖ్యలో వచ్చిన అభ్యర్థులకు మొదటగా అభినందించారు. ముఖ్యంగా కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. సమాజంలో విద్యతోనే విలువ ఉంటుందని, శ్రమ సాధన చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ లేదని అన్నారు. ఈరోజు నన్ను ఒక ఎస్సైగా మీ ముందు మాట్లాడేలా చేసింది చదువేనని తెలిపారు. అభ్యర్థులందరూ మంచి సాధన చేసి ఆర్మీ అగ్ని వీరులుగా కావాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా యువత దేశ సేవకు మరింత మంది ముందుకు వచ్చి తరించాలని సూచించారు. యువతి దేశ భవిష్యత్తు అని తెలిపారు. ఏదేమైనా ఇటువంటి సామాజిక స్పృహ సేవా కార్యక్రమాలతో సచ్చేందర్ సంస్థలుగా మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇటు వంటి సేవలతో సమాజానికి ఎంతో మేలు జరుగు తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొడిసెలరమణ గౌడ్, అల్లం సాయి కృష్ణ, మాసం అనిల్ కుమార్, కృష్ణ చౌహన్, ఎర్రోళ్ల సతీష్, కుశాల్ రెడ్డి, కాడెరుగుల రాజశేఖర్, వినీల్, జాదవ్‌శశి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తలు ఎప్పుడు ప్రజల్లో ఉండాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూన్ 29 (ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి, క్షేత్ర స్థాయిలో పని చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్ళాలని అన్నారు.అందరూ కలసి కట్టుగా సమన్వయంతో పని చేసినప్పుడే విజయం సాధించగలమని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెమోరియల్ ఉచిత మెగా వైద్యశిబిరం





**రామకృష్ణాపూర్, జూన్ 29,(ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కే సిఓఏ క్లబ్ లో సీనియర్ జర్నలిస్టు మునీర్ మెమోరియల్ ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. క్యాతనపల్లి మున్సిపల్ రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరం కరీంనగర్‌లో ని రెనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మంచిర్యాలలోని మెడి లైఫ్ సూపర్ స్పెషాలిటీ సహకారంతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, ఎస్సై జి రాజశేఖర్, అతిథులుగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, సీనియర్ అడ్వకేట్ సందాని, గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, మెడిలైఫ్ హాస్పిటల్ డాక్టర్ కుమార్ స్వామి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు అబ్బాస్, మాజీ ఎంపిటిసిలు పుల్లూరు కళ్యాణ్, గోపు రాజం, మాజీ కౌన్సిలర్ పర్వత విజయ హాజరై రిబ్బన్ కట్ చేసి ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించారు. అనంతరం మునీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వైద్య శిబిరంలో పట్టణ ప్రజలు సుమారుగా 1050 వరకు వివిధ పరీక్షలు నిర్వహించుకొని, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుకున్నారు. ఈ క్యాంపులో రక్త పరీక్షలు, బిపి, ఈసీజీ, టుడి ఈకో పరీక్షలు నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్, చెస్ట్ ఫిజీషియన్, కార్డియాలజీ, న్యూరాలజీ, జనరల్ సర్జన్, ఈ.ఎన్.టి, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్, మొదలగు సూపర్ స్పెషాలిటీ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహకుడు పుల్లూరి సుధాకర్ మాట్లాడుతూ మునీర్ పేరు చిరస్థాయిగా ఉండాలని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజు, ఎస్సై రాజశేఖర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అబ్దుల్ అజీజ్, టీబిజికేస్ అధ్యక్షుడు కెంగర్ల మల్లయ్య, సీనియర్ జర్నలిస్టు మునీర్ గురించి అతను ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వైద్య శిబిరం ముగిసిన అనంతరం పాల్గొన్న డాక్టర్లకు, మెడికల్ సిబ్బందికి, సహకరించిన వారికీ మునీర్ సోదరుడు అడ్వకేట్ సంధాని, స్నేహితుడు యాదిరెడ్డి, అబ్బాస్ ల చేతుల మీదుగా శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరగగా ఒక వెయ్యి 50 మంది క్యాంపుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, రామ్ రెడ్డి, రవి పాల్గొన్నారు

## గొప్ప నాయకున్ని కోల్పోయాం ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్




**ఖానాపూర్ జూన్ 29 (ప్రజా జ్యోతి ):** మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత రాథోడ్ రమేష్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రాథోడ్ రమేష్ జెడ్పీటీసీ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ...ఎంపీ, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ పదవులను చేపట్టి, ఆదిలాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని పేర్కొన్నారు.పార్టీలకతీతంగా పనిచేసిన గొప్ప నాయకుడిని అన్నారు.నేడు సమాజం గొప్ప నేతను కోల్పోయిందన్నారు. ఆయన ఈ ప్రాంతానికి వారు అందించిన సేవలు మరవలేనివన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురిజల రాజేశ్వర్ చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన భూక్యా జాన్సన్ నా యక్



**కడెం,జూన్ 29 (ప్రజా జ్యోతి):** మండలం లోని లింగాపూర్ గ్రామానికి చెందిన మలేషియా బాధితుడు గురిజల రాజేశ్వర్, ఏర్పాటు చేసిన చికెన్ సెంటర్ ను బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ప్రారంభించా రు. అనంతరం పలువురిని ప రామర్శించారు. అధైర్య పడకం డి అండగా ఉంటానని బరోసా ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో ముత్తినేని శివయ్య, మాదాసు నాగేష్, కుమ్మరి రంజిత్,కసుల రాజేష్, కల్వకుంట్ల నరేష్, క మ్మల స్వామి, గర్క రాజేష్, మలేసియా బాధిత కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నా యకులు, మాజీ ప్రజా ప్రతిని ధులు తదితరులు పాల్గొన్నా రు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జాన్సన్ నాయక్



**సిరికొండ, జూన్ 29, (ప్రజా జ్యోతి):** సిరికొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు చౌహాన్ ఉత్త మ్ ఇటీవలే గుండె పోటు తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇం చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ బాదిత కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. ఆదివారం మండలం లోని చీమన్ గుడి గ్రామం లోని మృతుని నివా సానికి వెళ్లి చౌహాన్ ఉత్తమ్ మృతి పట్ల తన ప్రగాఢ సం తాపాన్ని వ్యక్త పరచి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. ఈ కా ర్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొ న్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టిన జర్నలిస్టులు



**లక్సెట్టిపేట,జూన్ 29 (ప్రజాజ్యోతి):** మహా న్యూస్ ఆఫీసుపై జరిగిన దాడిని నిరసిస్తూ మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట లో నిరసన చేపట్టిన జర్నలిస్టులు,నల్లబ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టిన అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి,దాడికి కారణం అయిన వారిని కఠినంగ శిక్షించాలని కోరుతూ పోలీస్టేషన్‌లో పిర్యాదు చేసారు. ఈ సంధర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ మహాన్యూస్ ఆఫీస్ పై దాడి హేయమైన చర్య ఇలాంటి దాడులు ఇక మీదట జరుగకూడదంటే వెంటనే కారకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, సమాజం కోసం పనిచేసే మీడియా పై దాడి చేయడం వారి చేతగాని తనానికి నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమం లో సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చింత అభినయ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు రాజేశ్వర్ కుమార్,రమేష్ సీనియర్ పాత్రికేయులు వై.శ్రీనివాస్, సత్యనారాయణ, రాజు, తిరుపతి బుర్ర శ్రీనివాస్, మహేందర్, అనిల్, సంతోష్, శ్రీనివాస్, మనోజ్ కుమార్ అహ్మద్, షారుఖ్, సత్యం, ప్రేమ్ కుమార్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి రావి శ్రీనివాస్ సస్పెండ్



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 29, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ నియోజ కవర్గం ఇంచార్జ్ రావి శ్రీనివాస్ ను పార్టీ నుంచి ఆరేళ్ల పాటు స స్పెండ్ చేస్తూ అధిష్టానం ఉత్త ర్వులు జారీ చేసింది. టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి అధ్యక్షతన ఆదివారం జరి గిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. శ్రీనివాస్ గత కొంత కాలం నుంచి పార్టీ వ్యతి రేక కార్యక లాపాలకు పాల్ప డుతున్నట్లు ఆసిఫాబాద్ కొ మరం భీం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు అధిష్టానం కు ఫిర్యాదు చేశా రు. ఈ మేరకు ఆదివారం ప్ర త్యేక సమావేశం ఏర్పాటు చేసి ఈ నిర్ణయం తీసుకున్నారు. కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో గత కొంత కాలంగా విశ్వప్రసాద్, రావి శ్రీనివాస్‌ల మధ్య వర్గ విభేదాలు సైతం రగులు తున్నా యి. రావి శ్రీనివాస్ సస్పెండ్‌తో ఇక వర్గ విబేధాలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చెక్ పెట్టి నట్లు అయింది.

## విద్యుత్ షాక్‌తో 3 గేదెలు మృతి



**కడెం,జూన్ 29 (ప్రజా జ్యోతి):** మండలం లోని సారంగాపూర్ గ్రామంలో కరెంట్ షాక్‌తో కోలా శ్రీనివాస్, కోలా లక్ష్మీ నర్సయ్య, చేపూరి నర్సయ్యలకు చెందిన మూడు గేదెలు మృతి చెందాయి. వివరాల్లోకి వెళితే పంట పొలాల్లో విద్యుత్ స్తంభం నుం డి ఊడి తెగి పడిపోయిన కరెంట్ తీగ తాకి గేదెలు చనిపోయినట్లు బాధిత రైతులు తెలిపారు. విద్యుత్ తీగలు పడిపోయినపుడు అధి కారులు తీగలను సరిచేయకుండా నిర్ల క్యంగా ఉంచటం కారణం గానే మా గేదెలు చనిపోయాయి అ ని బాధితులు వాపోయారు. ఈ విషయం పై లింగాపూర్ సబ్ స్టేషన్ కి ఫిర్యాదు ఫోన్ ద్వారా చేస్తే సబ్ స్టేషన్ ఫోన్ ఆఫ్ చేసుకుని నిర్వర్తి స్తున్నారని బాధితులు పేర్కొన్నారు. చనిపోయిన గేదెలు ఒక్కొక్కటి సుమారుగా 60 వేల వరకు ఉంటుందని, విధుల్లో నిర్లక్ష్యం వహిం చిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ అధికా రులు బాధిత కుటుంబానికి నష్ట పరి హారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# నకిలీ ఆధార్ కార్డులు, నివాస ధ్రువపత్రాలను తయారు చేసే ముఠా సభ్యుల అరెస్టు

*నకిలీ ఆధార్ కార్డులతో, నివాస ధ్రువపత్రాలతో కేంద్ర ప్రభు త్వ రక్షణ రంగాల్లో ఉద్యోగాలు సాధించిన ఇతర రాష్ట్రాల వ్యక్తులు*

*ఒక్కొక్కరి దగ్గర లక్ష వసూలు*

*9 మంది అభ్యర్థులు నకిలీ ప త్రాలతో కేంద్ర ప్రభుత్వ రక్షణ రంగ ఉద్యోగలను తెలంగాణ కోటాలో సాధించారు*

*ఫోర్జరీ చీటింగ్ చేసి నకిలీ ప త్రాలను సృష్టించిన 12 మంది నిందితులు*

*ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్*

*ముగ్గురి రిమాండ్*



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 29, (ప్రజాజ్యోతి):** నకిలీ ఆధార్ కార్డులు, నివాస దృవపత్రాలను తయారు చేసే ఓ మూఠా సభ్యులను అరెస్ట్ చేసినట్లు ఉట్నూరు ఏఎస్పీ కా జల్ సింగ్ తెలిపారు. నకిలీ ఆ ధార్ కార్డులతో నివాస దృవ ప త్రాలతో కేంద్ర ప్రభుత్వ రక్షణ రంగాల్లో ఇతర రాష్ట్రాల వ్యక్తు లు ఉద్యోగాలు సాధించారని, ఫోర్జరీ చీటింగ్ చేసి నకిలీ పత్రా లు 12 మంది నిందితులు సృ ష్టించారని ఆమె వివరించారు. ఈ కేసులో ముగ్గురి ని అరేస్ట్ చేసి రిమాండ్ కు తరలించి న ట్లు తెలిపారు. ఇచ్చోడ మండ లం లోని ఇస్లాం నగర్ గ్రామా ని కి చెందిన షేక్ ఫరీద్, జాదవ్ గజానంద్ లను అరేస్ట్ చేసి రి మాండ్ కు తరలించినట్లు చె ప్పారు. ఉట్నూర్ ఎఎస్పి కాజ ల్ సింగ్ ఐపీఎస్ తెలిపిన వివ రాల ప్రకారం, ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో గత 25 న సహని సూరజ్ అనే వ్యక్తి ఇస్లాంనగర్ గ్రామము, అని తప్పుడు నివా స ధ్రువీకరణ సర్టిఫికెట్ సృష్టిం చి సిఐఎస్ఎఫ్ లో ఉద్యోగం సాధించాడు. పోలీసు వెరిఫికే షన్ లో భాగంగా అతని చిరు నామా తప్పుగా తేలింది. అ యితే అతను వాస్తవంగా ఉత్త ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వా రు. పేర్కొన్న ఇంటి నెంబర్ 48-2-2, ఇస్లాం నగర్ ఇంటి నంబరు సరిగా లేదన్న తర్వా త, వివిధ కోణాలలో విచారిం చగా తెలిసిన విషయం ఏమి టంటే ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 9 మంది ఇచ్చోడ లో కొందరూ వ్యక్తులను సంప్రదిం చి వారికి ఆధార్ కార్డు,నివాస ధ్రువీకరణ పత్రాలు కావల సిం దిగా ఒక్కొక్కరికి లక్ష రూపా యలు చొప్పున మాట్లాడుకు ని, మొదటగా దీపక్ తివారి అనునతడు ఆధార్ కార్డు రూ 4000 లకు చేసి, నివాస ధ్రువీ కరణ పత్రంపై పంచాయతీ సెక్రె టరీ వద్దకు వెళ్లగా, పంచాయ తీ సెక్రటరీ గ్రామస్తులు కాదని సంతకం చేయలేదని చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని, ఇస్లా మ్ నగర్ మాజీ సర్పంచ్ భార్య భర్తలు %-% షేక్ ఫరీద్, షేక్ ఖలీం కలిసి, పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి, మీ సేవ లో అప్లై చేసి తప్పుడు రెసిడె న్స్ సర్టిఫికేట్ పొందారని,దీపక్ తివారీ ఉద్యోగంలో చేరిన త ర్వాత మిగిలిన 8 మంది కూ డా ఇలానే చేసి, మీ సేవలో అ ప్లై చేశారు. సర్టిఫికెట్లను వెరిఫై చేసినప్పుడు వారు ఇస్లామ్ నగర్ వారికి కాదని నిర్ధారణ అ య్యింది. అయినప్పటికీ షేక్ ఫ రీద్, షేక్ ఖలీం కలిసి మిగిలిన వారికి కూడా తప్పుడు రెసి డె న్షియల్ సర్టిఫికెట్లు, ఆధార్ కా ర్డులు సృష్టించి ఇచ్చారని, దీని కి గాను మొత్తం రూ. 9 లక్షల కు ఒప్పందమయ్యి, ఇందులో రూ. 3 లక్షలు ఈ ఇద్దరికి వచ్చి నట్టు తెలిపారు. మిగిలిన రూ. 6 లక్షలు ఉత్తర ప్రదేశ్‌లోని హు ర్లిక్ వద్ద ఉన్నట్టు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న జా ధవ్ గజానంద్ (ఇస్లామ్నగర్ వాసి) వీరిని బెదిరించి డబ్బు కొట్టడానికి ప్రయత్నించగా, షేక్ ఖలీం, ఫరీద్ అతనికి రూ. 20, 000/వేలు ఇచ్చారని, తప్పు డు పత్రాలు తయారు చేసిన షేక్ ఫరీద్, షేక్ ఖలీం, ఈ వి షయం తెలిసినప్పటికీ దాచి డబ్బులు తీసుకున్న జాధవ్ గజానంద్‌ను గత 28 న రి మాండ్‌కు పంపించడం మైన దని చెప్పారు.నిందితులు ఇత ర రాష్ట్రాల వారికి ఆ సర్టిఫికెట్ల ను అందజేసి కేంద్ర ప్రభుత్వ రక్షణ రంగాలలో ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రోత్సహించార ని, ఈ నకిలీ సర్టిఫికెట్లతో వా రందరూ ఉద్యోగాలు సాధించి, ప్రస్తుతం ఉద్యోగాలు నిర్వహి స్తున్నారని తెలిపారు. విచార ణ వారిపై కూడా కొనసాగు తుందని, మిగిలిన విషయాలు త్వరలో తెలియజేస్తానని ఉ ట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐ పీఎస్ తెలిపారు. ఈ సమా వే శంలో ఏఎస్పీ తో పాటుగా ఇ చ్చోడ సీఐ బండారి రాజు, ఎ స్ఐ వి విష్ణువర్ధన్ పాల్గొన్నా రు.







## మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రామకృష్ణాపూర్, జూన్ 29,(ప్రజాజ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భీమా గార్డెన్లో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఎన్ను కోన్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా రామిడి కుమార్ పటేల్, అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, పటేల్, ఉపాధ్య క్షులు ఆత్మకూరి మహేందర్ పటేల్, మిట్టపల్లి సుధాకర్ పటేల్, పొనగంటే సత్తయ్య పటేల్, ఆశనవేణి సత్యనా రాయణ పటేల్, ప్రదాన కార్యదర్శిగా అలుగుల సత్తయ్య పటేల్, ముఖ్య సలహాదారులుగా పల్లె రాజు పటేల్, కోశాధికారిగా మేకల సురేందర్ పటేల్, సలహా దారులుగా కొల శ్రీనివాస్ పటేల్, దామర కొండ భీమ య్య పటేల్, కార్యదర్శిగా పెరుక క్రాంతి పటేల్, ఉప్పరి చంద్రమౌళి పటేల్, వీరమళ్ళ రాజయ్య పటేల్, రెంటం రవి పటేల్, సహాయ కార్యదర్శిగా ఇందూరి నారాయణ పటేల్, సామంతుల రాజన్న పటేల్, రామిడి రాజన్న పటేల్, రాంశెట్టి లక్ష్మణ్ పటేల్, ప్రచార కార్యదర్శిగా నరెడ్ల వెంకన్నను ఎన్నుకోవడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్బంగా నూతన అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య పటేల్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా మంద వేణుగోపాల్ పటేల్, అధ్యక్షులుగా ఆర్నె సతీష్ పటేల్, ఉపాధ్యక్షులుగా భీమ శరత్ పటేల్, సిద్ధం అనిల్ కుమార్ పటేల్, దబ్బేట సంతోష్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా రామిడి లక్ష్మీకాంత్ పటేల్, సహాయ కార్యదర్శిగా భీమ మహేందర్ పటేల్, గడ్డం సాయి ప్రణయ్ పటేల్, కోశాధికారిగా గోనె రాజేందర్ పటేల్, సోషల్ మీడియా ఇన్చార్జిగా మల్యాల బాలకృష్ణ పటేల్, ప్రచార కార్యదర్శిగా మాదాస్ రాజకుమార్ పటేల్ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా రాథోడ్ రమేష్ మొదటి వర్ధంతి

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 29, (ప్రజా జ్యోతి):** దివంగత నేత, మాజీ ఎంపీగా, ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్ గా మహా నేతగా ప్రజల గుండేల్లో చిరస్థాయిగా నిలిచి పోయార ని, వివిధ పదవుల్లో రమేష్ రాథోడ్ తనదంటూ ఒక ముద్ర వేసుకున్నారని పలువురు వ క్తలు పేర్కొన్నారు. దివంగత నేత రాథోడ్ రమేష్ కుటుంబ సభ్యులచే ఏర్పాటుచేసిన వి గ్రహ ఆవిష్కరణ, స్మృతి వనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ ప్రజా ప్ర తినిధులు పాల్గొన్నారు. స్వర్గీయ రమేష్ రాథోడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి జనం నీరా,"జనం" పలికారు. రాథోడ్ రమేష్ ను స్ఫూర్తిగా రాజకీ యాల్లోకి...రాజకీయాల కతీ తంగా నేతల పొగడ్తలు.... దివంగత నేత మాజీ ఎంపీ, ఎంఎల్ఏ, జిల్లా పరిషత్ చైర్మ న్ స్వర్గీయ రమేష్ రాథోడ్ ప్రథమ వర్ధంతినీ పురస్కరిం చుకొని,బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముధోల్ ఎమ్మె ల్యే రామారావు పటేల్, సిర్పూ ర్ ఎమ్మెల్యే హరీష్ బాబు, బీజే పీ నేతలు, రమేష్ రాథోడ్ కు టుంబ సభ్యులు సతీమణి మా జీ ఎమ్మెల్యే సుమన్ రాథోడ్, ని ర్మల్ జిల్లా పార్టీ అధ్యక్షులు, త నయుడు రితీష్ రాథోడ్ తో పా టు పలువురు కుటుంబ సభ్యులు పాల్గొనగా అతిథులుగా అదిలాబాద్ పార్లమెంట్ సభ్య లు గోడం నగేష్, అదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాదవ్, నిర్మల్ మాజీ ఎమ్మెల్యే నల్లా ఇంద్ర కరణ్ రెడ్డి, టీపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రంసుగుణ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లు లోలం శ్యాంసుందర్, సత్యనా రాయణ గౌడ్, సుహాసిని రెడ్డి, జనార్ధన్ రాథోడ్, ఖానాపూర్ బిఆర్ఎస్ నాయకులు భూక్యా



జాన్సన్ నాయక్, మాజీ ఎంపీ పీలు, మాజీ జడ్పీటీసీ లు, మాజీ ప్రజా ప్రతినిధులు హాజ రై, రమేష్ రాథోడ్ కి ఘణంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దివంగత రమేష్ రాథోడ్, మహానేతగా ప్రజల గుండెల్లో కొలువయ్యాడని నేతలు ప్రశంసించారు. రాథోడ్ సేవలను గుర్తు చేసుకున్నారు. రాజకీ యంలో తనదైన శైలిలో ముద్ర వేశారని కొనియా డారు. పార్టీల కతీతంగా నేతలు రమేష్ రాథోడ్‌ని ఆదర్శంగా తీసు కొని రాజకీయంలో రాణిస్తున్నా మని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగు తున్నామని పేర్కొన్నారు. రమేష్ రాథోడ్ రాజకీయ వారసత్వా నికి బీజేపీ భరోసాగా ఉంటుం దని బీజేపీ నేతలు పునరుద్ఘాటించారు. కి,,శే,,రాథోడ్ రమేష్ విగ్రహావి ష్కరణ, స్మారక స్మృతివనం ప్రారంభోత్స వంలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎంపి, ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్మెన్, సభ్యులు కి,,శే,,రాథోడ్ రమేష్ విగ్రహావిష్కరణ, స్మారక స్మృతివనం ప్రారంభోత్సవంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచా ర్జ్ ఆత్రం సుగుణ క్క ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలు గుదేశం పార్టీలో జడ్పిటిసి నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ గా, ఖా నాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా రాథోడ్ రమేష్ ఎన్నో ఎనలేని సేవలు చేశారని అ న్నారు. ఆయన ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాకు మంచి పేరు పొందిన వ్యక్తి నేడు రాజకీయంలో లేకపోవడం చాలా బాధాక రం అని, ఆయన నేటి యువ నాయకులకు రాజకీయ మార్గ దర్శకనేతగా, ఎదుగుతున్న త రుణంలో వారి యాదిని స్మరి స్తూ నేడు ప్రథమ వర్ధంతి సభ జరుపుకోవడం బాధాకరమని సు గుణక్క అన్నారు. ఈ కార్య క్రమం లో రాథోడ్ రమేష్‌కు టుంబసభ్యులు, నాగపూర్ మాజీ సర్పంచ్ సునీల్ జాదవ్, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులు రాథోడ్ రమేష్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## ఆడాలి ఆనందంగా చదవాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 29 ,( ప్రజాజ్యోతి ):** విద్యార్థులు మానసికోల్లాసానికి ఆటలాడుతూ ఆనందంగా చదువుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని కురాన్నపేట అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆదివారం ఆయన సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకుని వారితో ఆప్యాయంగా మాట్లాడారు. తరగతి గదిలో బోధన ఎలా కొనసాగుతుందని ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థమవుతున్నాయా అని ఆరా తీశారు. భోజనం రుచికరంగా పరిశుభ్రంగా ఉందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారితో సరదాగా వాలీబాల్ ఆటను ఆడి ఉత్సాహాన్ని నింపారు. పాఠశాల రిజిస్టర్ లను వంటగదిని పరిశీలించారు. డ్యూటీ టీచర్ రవిని పరిశుభ్రత పాటించాలని మెనూ ప్రకారం భోజనం అందేలా చూడాలని ఆదేశించారు.

## అమ్మాయిల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శ నాల మల్లేష్



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 29, (ప్రజాజ్యోతి):** జిల్లాలో అమాయక పేద ఆడ పిల్లలను అక్రమ రవాణా చే స్తూ ఇతర రాష్ట్రాలకు అమ్మ డం అత్యంత హేయమైన చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఇటీవల భీం పూర్ మండలంలో పదవ తర గతి బాలిక అక్రమ రవాణా ఘ టన వెలుగు చూసింది.గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరి గాయని, పేదరికాన్ని, అమా యకత్వాన్ని, ఒంటరి పిల్లలను ఆసరా చేసుకొని రవాణా ముఠాలు వల పన్నుతున్నారని అన్నారు. ఈ ముఠాలపై ప్రత్యే క నిఘా పెట్టి వారిని కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేశారు. మానవ అక్రమ రవాణాను అరి కట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి: సిఐ, రమేష్



**జైనూర్, జూన్ 29 (ప్రజాజ్యోతి) :** శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని జైనూర్ సీఐ ఈ రమేష్ అన్నారు. ఆదివారం జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచ్చం లొద్దిలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎ.రమేష్, జైనూర్ ఎస్సై జి.రవికుమార్, లింగాపూర్ ఎస్సై సిహెచ్ గంగన్న ఎస్సై బోజ్జిరావు, పోలీస్ సిబ్బంది టీజీఎస్పి 30 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామంలో నేరాల నివారణ, మత్తు పదార్థాలపై అవగాహన, ట్రాఫిక్ నియమాల పాటించడం, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, గ్రామంలో కొత్త వ్యక్తుల గుర్తింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీస్ శాఖ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ భద్రతా పరి రక్షణకు కృషి చేస్తుందనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందిం చారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లోని 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం, మరియు గ్రామంలోకి కొత్తగా వచ్చిన 4 గురు వ్యక్తులను విచారించి పంపడం జరిగింది. గ్రామంలోకి కొత్త వ్యక్తులు వచ్చినట్లయితే వెంటనే సమాచారం అందించాలని, మరియు అసాంఘిక కార్యక్రమాలు చేసే వ్యక్తులకు ఆశ్రయం కల్పించడం, ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని ప్రజలకు కోరారు.

## రోడ్డు పక్కన భారీ వాహనాలు నిలుపిన ఆరుగురు వాహన యజమానులపై కేసులు



**ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డు పక్కన ఆపి ఉన్న భారీ వాహనాలు**

**పలుమార్లు అవగాహన కల్పించినా పెడచెవిన పెడుతున్న యజమానులు**

**ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 29, (ప్రజా జ్యోతి):** ప్రమాదాలకు కారణం అవుతు న్న భారీ వాహన యజమాను ల పై కఠిన చర్యలు తీసుకోబ డతాయని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు.ఆదివారం సాయం త్రం స్థానిక ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ పరిధిలోని లాండ సాంగ్వి క్రాస్ రోడ్, తిరుపెల్లి ప్రాంతం లో రోడ్డు ప్రక్కన పలు మార్లు వాహనాలు నిలిపి ఉం చరాదని అవగాహన కల్పించి న పెడచవన పెడుతూ నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్న ఆరు గురు భారీ వాహన యజమా నులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గతంలో ప్రమాదాల కు కారణమ వుతున్న ఈ వా హనాలు పార్కింగ్ ప్రదేశాల లో నే నిలిపి ఉంచాలని జిల్లా పో లీసు యంత్రాంగం తెలియజేసి నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యజమానులు, కావున ఇకనుండి ప్రతిరోజు తనిఖలు నిర్వహిస్తూ, వాహన ప్రమాదా లను అరికట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రమాదాల ని వారణ చర్యల్లో భాగంగా భారీ వాహన యజమానులు రోడ్డు ప్రక్కన ప్రమాదాలకు కారణమ య్యేలా వాహనాలను నిలిపిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చా రు.

## దేశ వ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికులు విజయవంతం చేయాలి

### సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్



**రామకృష్ణాపూర్, జూన్ 29,(ప్రజాజ్యోతి):** బొగ్గు గని కార్మికుల హక్కుల కోసం కోల్ వర్కర్స్ ఫెడరేషన్ ఇచ్చిన నిర్ణయం మేరకు జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బొగ్గుగని కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా కోల్ వర్కర్ ఫెడరేషన్ ఆఫీస్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం రామకృష్ణపూర్ పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం లేబర్ కోడుల వలన జరుగు నష్టాన్ని వివరించే బుక్ లేటును సిఐటియుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మన పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ కర్ణాటకలతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాలలో పని గంటలను పెంచే విధంగా కేబినెట్లను ఆమోదం చేసుకున్నారని భవిష్యత్తులో లేబర్ కోడులు అమలు అయితే పనిగంటలను పెంచి యత్నాలు చేస్తున్నారని విమర్శించారు. సంస్థ పరిరక్షణ కోసం కార్మిక సంఘాల మధ్య ఉన్న సిద్ధాంతాలను పక్కనపెట్టి కార్మికుల కోసం చట్టబద్ధమైన హక్కులను కాపాడుట కోసము అందరము ఏకమై జులై 9న సమ్మె చేయాలని నిర్ణయించినందున కార్మికులందరూ సమ్మెలో పాల్గొనే విజయవంతం చేయాలని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఆ రోజున ధర్నాలు నిరసన ర్యాలీలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో వేతన ఒప్పందాలు ఉండవని సమ్మె హక్కు సైతం లేకుండా చేయాలని చూస్తున్నారని ఈ విషయమై కార్మికులందరూ ఆలోచించాలని, సమ్మె బుక్ లెట్ ను ప్రతి ఒక్క కార్మికుడు చదివి జరుగుతున్న విషయాలు తెలుసుకోవాలని ఈ యాజమాన్యం సైతం కార్మికులకు చెప్పడానికి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామగిరి.రామస్వామి వడ్లకొండ.ఐలయ్య, సెక్రటరీలు జడల ప్రవీణ్, బుద్ధ సురేష్, అంగడి రాజ్ కుమార్, పసునూటి శ్రీకాంత్, ధనిశెట్టి సురేష్, నాగవెల్లి శ్రీధర్, పంగ.మల్లేష్, తాజుద్దీన్, సయ్యద్ అమీన్ నామాని. సురేష్ లు పాల్గొన్నారు.

### రాజ్ గోండ్, బిరుదు గోండ్ ఉద్యోగులకు

# కోమురం భీమ్ కాలనీవాసుల ఆత్మీయ సన్మానం



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 29, (ప్రజాజ్యోతి):** ఆదివాసీ హక్కుల పోరాట స మితి (తుడుం దేబ్బ) మావల మండల కమిటీ, కోమురం భీమ్ కాలనీ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో రాజ్ గోండ్ ఉద్యో గుల సంఘం, బిరుదు గోండ్ తోటి సేవా సంఘాల నేతలకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. ఆదివారం మావల మం డలం కొమురం భీం కాలనీలో ఆత్మీయ సన్మాన సభ కార్యక్ర మంలో కమిటీ సభ్యులకు పూ ల బొకే, శాలువాతో ఘనంగా సత్కరించి శ్రీ రాజా రావణ ప్ర తి మ బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాజ్ గోండ్ ఉద్యో గ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనక దేవేంద ర్, మేస్రం గంగారాం, జాతీయ కమిటీ సభ్యులు సెడ్మకి గోద్రు, అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మేస్రంశేఖర్, కనక రామారా వు, కోవనాగోరావు, నిర్మల్ జి ల్లా అధ్యక్షులు తోడసం గోవర్ధ న్, రాష్ట్ర, జిల్లా, మండల కమి టీ సభ్యులు పాల్గొన్నారు. బిరు దు గోండ్, తోటి సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మర్సకోలా తిరుపతి, తోడసం శ్రీనివాస్, నైత్రం రమేష్, మర్సు కోలా అశోక్, కాత్లే పృథ్వీరాజ్, బిరుదు గోండ్ తో టి సంఘం రాష్ట్ర, జిల్లా మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వీరిని కూడా అదేవిధంగా శాలువా, పూల బోకెలతో సత్కరించి రాజా రావణ్ ప్రతిమని బహు కరించి సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తు డుందెబ్బ రాష్ట్ర కార్యనిర్వా హణ అధ్యక్షులు గోడం గణేశ్, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జాతి సమస్యల కొరకు జల్ జంగల్, జమీన్ సాదన కోరకు సంస్కృతి సాంప్ర దాయాలకొరకు ఆదివాసుల హక్కులకై ప్రతి ఒక్కరూ ముం దుండి పోరాడాలని,పోరాటాల ద్వారానే, హక్కులు దక్కుతా యని, ప్రతి ఒక్కరూ సంఘటి తమై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. హక్కులు అం టే 1/70 , పేసాఛట్టం, అడవి హక్కుల చట్టం పోరాటాల ద్వా రానే వచ్చాయని, దానిని కా పాడే బాధ్యత ప్రతి ఒక్కసంఘ బాధ్యులపై ఉంటుందని గుర్తు చేశారు. ఆనాడు కొమరం భీమ్ జల్, జంగల్, జమీన్ కొర కు పోరాడి అసువులు బాసినా ప్రభుత్వాలు ఆదివాసులకు కొన్ని చట్టాలు నిర్మించాయని, భా రత రాజ్యాంగంలో పొందు పరిచారు కానీ అమలు కావడం లే దని, ఆదివాసి చట్టాల ని భారత రాజ్యాంగంలో పొందు పరి చి ఉన్నా అమలు కావాలంటే ప్రతి ఒక్క సంఘ బాధ్యుడు ఆ దివాసులతో ఆదివాసి ప్రజలతో సమన్వయమై పోరాటాలు చేస్తేనే ఆ చట్టాలు మనకు ద క్కుతాయని, ఆదివాసీలు చదువులకు ఆమడ దూరంలో ఉన్నారని, ఆదివాసి పిల్లలందరూ చక్కగా ఉన్నత చదువులు చదువుతేనే రేపటి రోజుమంచి భవిష్యత్తు ఉంటుందని, చదు వు అనేది ఒక పులి పాలు లాం టిదని, ప్రతి ఒక్కరూ చదువు పై దృష్టి పెట్టి ఉన్నత చదువు చదవడానికి సంఘ బాద్యులు, సంఘ నాయకులు, మేధావు లు, విద్యావంతులు, నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు సహ కరించాలని ఈ సందర్భంగా వి జ్ఞప్తి చేశారు. ఆదివాసులపై జరుగుతున్న దాడులను పసిగ ట్టి నిర్మాణాత్మక ఉద్యమాలు ఉండాలని పిలుపు నిచ్చారు. ఒకవైపు ప్రభుత్వాల దాడి, ఒక వైపు గిరిజనేతరుల దాడి,మన రిజర్వేషన్ దోపిడీ హక్కుల కా ల బంధం జరుగుతున్నా ప్రభు త్వం, అధికారులు చోద్యం చూ స్తున్నారని విమర్శించారు. ప్రతి ఒక్క సంఘ బాద్యుడు తొమ్మి ది తెగల ఆదివాసి సంఘాల బాధ్యులందరూ కూడా ఐక్య మత్యంతో ఆదివాసులకు రక్ష ణ కవచంగా నిలబడి ఆదివాసి హక్కులను ప్రభుత్వాల మెడ లు వంచైనా సాధిం చుకుందా మని పిలుపు నిచ్చారు. ఈ కా ర్యక్రమంలో వేట్టి మనోజ్, తుడుందేబ్బ జీల్లా ప్రదాన కార్య దర్శి, ఉయిక సుదర్శన్ పర్ధాన్ సంఘం జిల్లా అ ధ్యక్షుడు గో డం రేణుకా ఆదివాసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు, ఉ యిక ఇంద్ర మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు, ఆత్రం గణప తి డివిజన్ అధ్యక్షులు,వేడ్మ ముకుంద్, మండల అధ్యక్షులు మావల, సోయం లలిత బా యి డివిజన్ మహిళా అధ్యక్షు రాలు, సోయం సుమన్ బా యి, తోడసం ప్రకాష్, పుస్నక రమేష్, పుస్నక నాగోరావు, కుంర గోవింద్ రావు, మేశ్రం తు లసిరాం పటేల్, కుడిమేత జం గు, చిత్రం సోము, ఉయిక చం ద్రకాంత్, పాల్గొ న్నారు.

# మాభూమి రథయాత్రను విజయవంతం చెయ్యండి



**రామకృష్ణాపూర్, జూన్ 29,(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ విశారదన్ మహ రాజ్ లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర జులై నాలుగో వారంలో మంచి ర్యాల జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాభూమి రథయాత్ర ఉమ్మడి జిల్లా ఇన్చార్జి అన్నెల లక్ష్మణ్ మాట్లాడుతూ మాభూమి రథయాత్ర బీసీ, ఎస్సీ, ఎస్టీల కన్నీళ్లు తుడిచే రథయాత్ర అని ప్రజలు సమస్యలను రథ యాత్రలో డాక్టర్ విశారదన్ మహరాజ్ కి వినతిపత్ర రూపంలో అందించి సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్‌కి పూర్తి సహకారం అందించాలని కోరారు. జేఏసీ జిల్లా నాయకులు రామస్వామి, నందిపాటి రాజు, రేగుంట రాకేష్, తాళ్లపెల్లి చంద్రశేఖర్, గొడిసెల సురేందర్, అజయ్, ఆసిఫాబాద్ జిల్లా నాయకులు, రాజ్ కుమార్, సురేష్ పాల్గొన్నారు.

# మహా న్యూస్ ఆఫీస్‌పై బిఆర్ఎస్ దాడిని ముక్త కంఠంతో ఖండించిన జర్నలిస్టులు



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 29, (ప్రజాజ్యోతి):** మహా న్యూస్ ఆఫీస్ పై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసి జ ర్నలిస్టులపై దాడి చేసిన బిఆర్ ఎస్వీ నాయకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని టియుడబ్లు జె (టిజెఎఫ్) జిల్లా అధ్య క్షులు బేత రమేష్ డిమాండ్ చేశారు. మహా న్యూస్ ఆఫీస్ పై జరిగిన దాడిని ఖం డిస్తూ ఉట్నూర్ లో ఆదివారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఏజెన్సీ జర్నలిస్టులు నల్ల బ్యా డ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచే మీడియాపై భౌతిక దాడులు సరి కాదన్నా రు. ఘటనకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇలాంటి సం ఘటనలు పునరావృతం అయితే జర్నలిస్టులు తిరుగుబాటు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సినీయర్ జర్నలిస్టులు సయ్యద్ కరీం, ఉట్నూర్ ప్రెస్ క్లబ్ అధ్య క్షులు జాడి మల్లేష్, ప్రధాన కా ర్యదర్శి జావిద్, రాజగోపాల్, అక్బర్, స్వామి, శ్రీనివాస్, కొండ ప్రశాంత్, అశోక్, సతీష్‌లు పాల్గొన్నారు.

# 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 29, (ప్రజాజ్యోతి):** జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం ఘణంగా నిర్వహించాలని జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ పిలుపు నిచ్చారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గడియార్‌గర్, ఇంద్ర నగర్, మావల మండల కేంద్రంలో జెండా గద్దెల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి జూలై 7 తేదీన 31 సంవత్సరాలు గడుస్తున్నాడయని, ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగనేతృత్వం లో 1994 జులై 7న మాది గ ల హక్కుల కోసం ఉద్భవించిన దండోరా ఉద్యమం, ఎస్సీల వర్గీకరణ సమాజం అందించి న సంఘీభావం మద్దతుతో విజయాన్ని సాధించడం జరిగిం దని, అదే సందర్భంలో కులం కోసం ఏర్పడ్డ సంఘ మైన ప్ప టికీ సమాజం పట్ల బాధ్యతతో మాన వీయకోణంతో ప్రభుత్వాలతో విరోచి తమైన పోరా టాన్ని కొనసాగించి, ఆరోగ్యశ్రీ , వృద్ధులు, వికలాంగులు, వితం తువులు, పెన్షన్ల పెంపుతో పా టు, 6 కిలోల బియ్యం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను యధావిధిగా కాపాడడం కోసం, మహిళలపై రక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 33 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటుకై, ఇలా చెప్పుకుంటూ పోతే సమాజంపట్ల బా ధ్యతతో అనేకమైనటువంటి మానవీయ కోణంతో ఉద్య మాలు చేసిన ఘనత ఎమ్మా ర్పీఎస్ ఉద్యమానికి దక్కిందని అన్నారు. అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులు శ్రేణులు అన్ని మండలాల ఇన్చార్జీలు ఇక ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా గ్రామ గ్రామాన మండలాలలో జిల్లా కేంద్రంతో సహ జూలై 7న ప్రతి మాదిగ వాడల్లో పండగ వాతా వరణాన్ని తలపించే విధంగా ఏర్పాట్లు ఘనంగా చేసు కో వాల్సిందిగా పిలుపు నిచ్చారు. మనకు అండగా నిలిచిన అన్ని వర్గాలను సన్మానం చె య్యాలని పిలుపు నిస్తూ, 30 ఏళ్ల పోరాటంలో సమాజానికి అందించిన ఫలితాలను వివ రించాలని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో నాయ కులు రాచర్ల శరత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మావల మండల అధ్యక్షులు రోడ్డ గంగ న్న మాదిగ, బొల్లారపు విట్టల్ మాదిగ, కృష్ణపల్లి రాజేశ్వర్ మాదిగ, చిన్నయ మాదిగ, రో డ్డ ప్రదీప్ మాదిగ, తారే రాజే శ్వర్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, నాని మాదిగ పా ల్గొన్నారు.

### ఆదిలాబాద్ కలెక్టరేట్ క్యాంపులో

# ఘణంగా ప్రశాంత చంద్ర మహలనోబిస్ జయంతి





**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 29, (ప్రజా జ్యోతి):** 19 వ జాతీయ గణాంక దినో త్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రా జర్షి షా ప్రశాంత చంద్ర మహ ల నోబిస్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బి.వెంకటరమణ, డివిజనల్, మండల గణాంక అధికారులు, కార్యాలయ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ గణాంకాలు, ఆర్థిక ప్రణా ళికా రంగంలో మహలనోబిస్ చేసిన కృషికి గుర్తింపుగా ఏటా జూన్ 29 న 'జాతీయ గణాంక దినోత్సవం'గా జరుపుకోవాలని భారత ప్రభుత్వం తీర్మానించిం దని, ఈ సందర్భంగా ప్రతీ సం వత్సరం జూన్ 29న జాతీయ గణాంక దినోత్సవం'గా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జాతీయాదాయాన్ని అంచనా వేయడంలో, ప్రభు త్వ విధానాలను రూపొందించ డంలో గణాంకాలు ముఖ్యపా త్ర పోషిస్తాయని వీటిని సేకరిం చే కార్యక్రమాలను అభివృద్ధి చేయడంతోపాటు గణాంక కార్యకలాపాలను సమన్వ యం చేయడానికి మహలనో బిస్ వివిధ సంస్థలు, పద్ధతుల ను ఏర్పాటు చేశారన్నారు . అందుకే 'ఆధునిక భారత గ ణాంక పితామహుడి' గా పిలు స్తారన్నారు. సామాజిక, ఆర్థిక ప్రణాళికల్లో గణాంకాల ప్రాము ఖ్యాన్ని ప్రజలకు తెలియజేయ డం ముఖ్య ఉద్దేశమన్నారు.

1931, డిసెంబరు 17 న కోల్క త్తలో ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ (ఐఎస్ఐ)ను ఏ ర్పాటు చేశారు. 1947-51 ఐ క్యరాజ్యసమితి సబ్ కమిషన్ ఆన్ సాంప్లింగ్ కు ఛైర్మన్ గా వ్యవహరించారు. స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం జాతీయాదాయాన్ని అంచనా వేయడానికి, గణాంకాల సేకరణకు ఒక సమగ్ర పద్ధతిని రూపొందించడానికి 1949లో జాతీయాదాయ అంచనాల కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి మహలనోబిస్ అధ్యక్షుడిగా, డి.ఆర్. గార్గిల్, డాక్టర్ వీకేఆర్వీ రావు సభ్యులుగా ఉన్నారు. దీన్నే 'హై పవర్ ఎక్స్పర్ట్ కమిటీ' అంటారు. 1950లో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వ్యవహరించారు. 1950లో నేషనల్ శాంపిల్ సర్వేను ఏర్పాటు చేశారు. 1955-67 వరకు భారత ప్రణాళికా సంఘంలో సభ్యుడిగా ఉన్నారు. మహలనోబిస్ 1893, జూన్ 29 న నాటి బెంగాల్ ప్రెసిడెన్సీలోని కోల్కత్త లో జన్మించారు. ఈయన 1936లో 'మహలనోబిస్ డిస్టెన్స్' అనే భావనను ప్రవేశపెట్టారు. గణాంకాల సేకరణలో ఇది విప్లవాత్మక మార్పులు తెచ్చింది. రెండో పంచవర్ష ప్రణాళికలో దేశంలో పారిశ్రామికీకరణ ప్రణాళికలను రూపొందించి, అభివృద్ధి చేయడంలో ముఖ్యపాత్ర పోషించారు. 1972, జూన్ 28 న మరణించారని తెలిపారు.